


# నెలనెలా నవ్వుల పండగ

**కామెడీ క్లబ్ కథలు** **మల్లాది వెంకటకృష్ణమూర్తి**

## *భగవద్గీత*

**హరికథ చెప్పే పెద్దమనిషి** ఆ రాత్రి గ్రామస్థులతో చెప్పాడు
"రేపు భగవద్గీత మీద ప్రవచనం చెబుతాను. మీరంతా అందులోని పంతొమ్మిదో అధ్యాయం చదువుకుని రండి" అని.

మర్నాడు హరిదాసు గ్రామస్థులని అడిగాడు.
"మీరంతా నే చెప్పినట్లుగా భగవద్గీతలోని పంతొమ్మిదో అధ్యాయం చదువుకుని వచ్చారా?"

"చదివాం" గ్రామస్థులంతా ముక్తకంఠంతో చెప్పారు.

వాళ్ళవంక దీక్షగా చూసి చెప్పాడా హరిదాసు
"ఇవాళ అబద్ధాలడితే వచ్చే నష్టం గురించి చెబుతాను. ఎందుకంటే మీరంతా అబద్ధాలకోర్లు. గీత పద్దెనిమిదో అధ్యాయంతో ముగుస్తుంది. అందులో పంతొమ్మిదో అధ్యాయం లేనే లేదు..!"

★★★★

## చౌచౌ... పెరుకొచ్చిన నవ్వులు

కోటీశ్వరుడు పున్నయ్య శ్రేష్టి పరమలోభి. చందాలకోసం వచ్చేవారిని చూస్తే కడుపుమంట. ఒకరోజు దేవాలయ పునరుద్దరణ చందాలకోసం వచ్చారు కొందరు. విషయం సేఠ్ గారికి వివరించగానే

"మీరేం చెపుతున్నారో నాకు తెలియడమే లేదు. ఈమధ్య నాక్కొంచెం చెవుడు వచ్చింది" అన్నారాయన.

ఒకరు కుడిచెవి దగ్గరగా నోరుపెట్టి "దేవాలయం బాగు చేయిస్తున్నాం. ఐదువందలన్నా చందా ఇవ్వండి" అని పెద్దగా అరిచారు.

"మీరేం చెప్తున్నారో నాకు వినపడటంలేదు" అన్నారు శ్రేష్టిగారు చెవులు మూసుకుంటూ.

"మా తాతయ్య తన చెవులతో వీణ వాయించేవాడట, తెలుసా?" అన్నాడు సురేష్ గొప్పగా.

"సరేలే మా తాతయ్య అయితే తన మీసాలతో మృదంగం వాయించేవాడట"

ఒక టీచర్ క్లాసులో పిల్లలకు సారాయి వల్ల కలిగే దుష్పరిణామాలను ఇలా వివరిస్తున్నాడు "ఉదాహరణకు కొన్ని మొక్కలకు రోజూ కొంచెం కొంచెం నీళ్ళుపోస్తూ ఉంటాం అనుకోండి. అప్పుడా మొక్కలు పచ్చగా దినదినాభివృద్ధి పొందుతాయి. నీటికి బదులు సారాయి పోశాం అనుకోండి. అప్పుడా మొక్కలు వాడిపోయి కొద్దిరోజుల్లో ఎండిపోతాయి. ఈ ఉదాహరణ వలన మీకేం తెలుస్తుంది?"

"కడుపులో మొక్కలు పెరుగుతున్నప్పుడు నీటికి బదులుగా సారాయి తాగరాదు. తాగితే అవి చస్తాయి."

❦❦❦

కంట్రాక్టర్ రోడ్డు వేస్తున్న కూలీలను పర్యవేక్షించటానికి వచ్చేటప్పటికి ఒక కూలిపిల్లవాడు పనిచెయ్యకుండా ఆడుకుంటూ కనిపించాడు. కంట్రాక్టర్ ఆ పిల్లవాడిని వెంటనే పనిలోనుండి తీసివేసి మేస్త్రిని పిలిచి "ఏమయ్యా ఆ కుర్రవాడు పనిచెయ్యకుండా గంతులేస్తుంటే నీవేం చేస్తున్నావ్?" అని గద్దించాడు.

"క్షమించండి సార్ ఈ పిల్లవాడు రోజూ వచ్చి ఇక్కడ ఆడుకుంటుంటే మీ పిల్లవాడు కాబోలని ఊరుకున్నాను."

❦❦❦

రెండు రోజులు రైలు ప్రయాణం చేసి వచ్చిన మతిమరుపు ప్రొఫెసర్‌గారు చాలా అలసిపోయారు. హోటల్ తిండి పడక డిసెంట్రీ కూడా పట్టుకుంది. దానికి తోడు రిజర్వేషన్‌లో పై బెర్తు దొరికింది. "పై బెర్తు మూలంగా తెల్లవారే వరకు ఎక్కటం, దిగటంతో నా ప్రాణం పోయిందనుకో" అన్నాడాయన భార్య దగ్గర తన బాధలు చెప్పుకుంటూ –

"అటువంటప్పుడు క్రింది బెర్త్ ఆయన్ను బ్రతిమాలుకుని బెర్తులు మార్చుకోవచ్చుకదా" అందావిడ.

"అవును నేనూ అలాగే అనుకున్నాను. కానీ క్రింద బెర్తుమీద ఎవరూ లేరు. ఖాళీగా ఉంది. ఏం చెయ్యను?" వాపోయాడాన.

❦❦❦

"చూడండి. మీరు రికమెండ్ చేశారు కదాని ఆ కుర్రాడికి ఉద్యోగం యిచ్చాను కానీ అతను బుద్ధిమంతుడిలా కనిపించటంలేదా?"

"అలా అనకండి కేవలం ముఖం చూసి నాలుగురోజుల్లో అటువంటి నిర్ణయానికి రాకూడదు."

"ఆ కుర్రాడి ముఖం చూసి నేనిది చెప్పటం లేదు. మీరు పంపించిన రోజే డబ్బిచ్చి బ్యాంకులో కట్టి రమ్మని పంపాను. అప్పుడు వెళ్ళినవాడు ఈ రోజు వరకు తిరిగి రాలేదు. ఇక అతని ముఖం చూసిందెప్పుడు?"

కోర్టులో విసుగెత్తిపోయిన జడ్జిగారు –

"విడాకులెందుకు కావాలయ్యా నీకు?"

"నా భార్య నాతో మాట్లాడి మూణ్నెల్లయింది"

"ఎంత అదృష్టవంతుడివి నువ్వు. ఖర్మ అంత మంచి పెళ్ళాం దొరికినందుకు సంతోషించక ఇంత దూరం రావటమేమిటయ్యా"

“అరెరే ఇనప్పెట్టె తాళం వేయటం మర్చిపోయి బజారుకు వచ్చేశామే. దానిలో మొన్న బ్యాంక్ నుంచి తెచ్చిన పదివేలూ ఎలా ఉన్నాయి?" అన్నాడాయన భార్యతో.

"ఫర్వాలేదు భయపడకండి. నేను యిక్కడే మీ ప్రక్కనే ఉన్నానుగా" అంది భార్యామణి.

కొందరు యువకులు ఊళ్ళో స్విమ్మింగ్ పూల్ నిర్మించటానికి చందాలు పోగుచేస్తూ "అందరికి ఉపయోగకరమైన ఈ స్విమ్మింగ్ పూల్‌కు మీకు తోచిన చందా ఇవ్వండి" అన్నారు శెట్టిగారితో.

"తప్పకుండా నా చందాగా అయిదు బిందెల నీళ్ళు రాసుకోండి" అన్నాడా పీనాసి.

COMMENTS